తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
19 నవంబర్ 2024
పేజీలు : 08



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి రూరల్ నవంబర్ 18 (జనంసాక్షి) :**

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మార్చాల, సంజాపూర్ గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల మాటలు నమ్మి బయటి వ్యక్తులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని అన్నారు. రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్రంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు క్వింటాల్‌కు 500/- బోనస్‌గా ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటలను విక్రయించాలని సూచించారు. 11లో..

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి బ్యూరో నవంబర్18 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన గ్రూప్- 3 పరీక్షల నిర్వాహణకు ఆయా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. సోమవారం పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం పరీక్షల నిర్వహణను పూర్తిచేశారు. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు కొత్తకోట, వనపర్తి సమీపంలోని విద్య సంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూశామన్నారు. పరీక్షలు పూర్తి అయిన తర్వాత పరీక్షల నిర్వహణ అధికారుల సూచన మేరకు అవసరమైన సామాగ్రితో పాటు, జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంచీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగడానికి జిల్లా పోలీస ు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నందున అభినందించారు. ఎస్పీ వెంట వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, వనపర్తి సీఐ, క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## గడువులోపు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం

### డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు

**మహబూబ్ నగర్ బ్యూరో (జన్మ సాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కల్పన పేర్కొనే విషయంపై వెనుకబడిన వర్గాల (బీసీ) ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు, సెక్రెటరీ సైదులు, జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పి డి.జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, కలిసి స్వాగతం పలికారు. జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు, సెక్రెటరీ సైదులు కలిసి స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి బహిరంగ చర్చను ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ చర్చలో చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, బీసీ కమిషన్, బీసీ సంఘాల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రజాభి ప్రాయ సేకరణలో బిసి సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సోమవారం చేరుకున్న డెడికేటెడ్ బి.సి.కమిషన్ చైర్మన్ బుసాని వెంకటేశ్వరరావుకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పి డి.జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులు మొక్కలను అందించి స్వాగతం పలికారు.

## ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీరాజ్ ఏఈ

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి సోమవారము ఓ వ్యక్తి నుంచి 50,000 రూపాయల లంచం తీసుకుంటూ ఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్‌గా ఇటిక్యాల మండల పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు అధికారులకు పట్టుబడినారు.

# బలహీన వర్గాల గొంతుక దేవేందర్ రాజు

## ఎండిఆర్ పౌండేషన్ ద్వారా పేదలకు అండ వైభవంగా మాదిరి మహారాజు జన్మదిన వేడుకలు





సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 18(జనంసాక్షి)ః

నిత్యం సమాజ సేవలో ఉంటూ బలహీన వర్గాలకు గొంతుకగా నిలుస్తూ ఎండిఆర్ పౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు దేవేందర్ రాజు.. అనాథ శవాలకు అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఎండీఆర్ ఫౌండర్ మాదిరి దేవేందర్‌రాజు జన్మదిన వేడుకలను ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, సమాజ సేవకులు ఆయన జన్మదిన వేడుకలను వైభవోపేతంగా నిర్వహించుకున్నారు. తాత రామచంద్రయ్య తండ్రి జైపాల నుంచి సేవా స్పూర్తిని వారసత్వంగా అందుకున్న నాయకుడిగా సామాన్యుల పక్షాన నిలిచి, ప్రజాప్రస్థానం కొనసాగిస్తూ బడుగు, బలహీన వర్గాల గొంతుకవు నీవు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ప్రజల నుంచి జేజేలను ఆందుకుంటున్నాడు. కరోనా రక్కసి కాటేస్తున్న వేళ నిస్సహాయులై తల్లడిల్లిన నిరుపేదల కంచంలో అన్నం ముద్దవై ఆకలి తీర్చి, నిత్యావసర సరుకుల పంపిణీతో ఎందరో బిడ్డల కడుపు నింపారు. పొట్టకూటి కోసం ఈ ప్రాంతానికొచ్చి అకాల మరణం చెందినవారికి అన్నీ నీవై, అంత్యక్రియలు నిర్వహించి, దిక్కుమొక్కు లేని అభాగ్యుల ఆత్మశాంతికి మీరొక్కరే ఆ నలుగురిగా అవతారమెత్తారు. తాత రామచంద్రయ్య పట్వారి ముద్దుల మనవడా, తండ్రి జైపాల్ రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని పటాన్‌చెరు సర్పంచిగా ప్రజల బాగుకోసమే పనిచేశారు. ఆ దారిలోనే నీ బిడ్డ ప్రిథ్వీరాజుతోనూ అదే అడుగులు వేయిస్తుస్తున్నారు. ఎండీఆర్ అంటే చైతన్యానికి చిహ్నంగా మళిచి ఎందరికో మార్గదర్శిగా మారారు. పేదలు, సామాన్యులకు అండగా నిలవాలని, వాళ్ల కష్టసుఖాల్లో మీరూ పాలుపంచుకోవాలని, ఆకలి కడుపులకు ఆసరాగా నిలిచేందుకు మీరు నాటిన మొక్కఎండీఆర్ ఫౌండేషన్' మహావృక్షమై ఎదుగుతూ ఎందరికో నీడనిచ్చిందని ఫౌండేషన్ సభ్యులు హర్షధిరేఖలతో ఆనందోత్సహాల మధ్య ఆయన జన్మదిన వేడుకలను పండుగగా జరుపుకున్నారు.



## దుకాణాల సముదాయాన్ని ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్

**సదాశివపేట నవంబర్ 18(జనం సాక్షి).**

పట్టణంలోని 24వ వార్డ్‌లోని బంగారు మైసమ్మ ఆలయం ముందు ఏర్పాటు చేసిన దుకాణాల సముదాయాన్ని సోమవారం నాడు మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటలు ,వైస్ చైర్మన్ చింతా గోపాల్ మరియు ఎమ్మెల్యే తనయుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయి నాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ గుడి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని, దాతల మీద ఆధారపడకుండా అంచలంచలుగా దేవాలయానికి వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. సముదాయలతో వచ్చే ఆదాయం ఆలయ అభివృద్ధికి వాడుకోవాలని అన్నారు. ప్రధాన రోడ్డుపై ఉన్నటువంటి దుకాణాల ద్వారా కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కలింపటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, నాయకులు పృథ్వీరాజ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత హాస్పిటల్ నందు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం జరిగింది. అందులో ఒక పాప, ఇద్దరు బాబులు జన్మించారు. వారు ముగ్గురు కూడా ఆరోగ్యంతో ఉన్నారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ అశ్విని, డాక్టర్ వినీషారెడ్డి, పిల్లల డాక్టర్ బిందు సాగర్ పాల్గొనడం జరిగింది.




## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయిలో బ్లాక్ బెల్ట్‌లు సాధించిన గద్వాల విద్యార్థులు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)**

మక్తల్ ప్రాంతంలో డ్రాగన్ షోటో ఖాన్ కరాటే స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో గద్వాల జిల్లా నుండి కరాటే మాస్టర్ అర్బత్ ఆధ్వర్యంలో 50 మంది కరాటే విద్యార్థులు బెల్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఇందులో ఐదు మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు అక్షయ్ జగ్గలి, విజయ్, నరసింహ, కె .ప్రశాంత్, ఎండి అబుసర్లు పాల్గొని క్రీడా స్పూర్తిని కనబరిచి బ్లాక్ బెల్టును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమార్, కరాటే చీఫ్ ఎగ్జామినేనర్ అమ్రేష్,కరాటే అడ్వైజర్ వెంకటేశ్వర్లు కృషి మాస్టర్ అర్బత్‌కు వారు అభినందనలు తెలియజేశారు. గద్వాల ప్రాంత కరాటే మాస్టర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులుగా సోమ శేఖర్

**ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (జనం సాక్షి)**





టీపీటీఫ్ జిల్లా అధ్యలుగా సోమ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించారు. సమావేశ అనంతరం 2024-26 సంవత్సరాలకు గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్‌లు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎం. సోమ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బిచ్చయ్య, జనార్దన్ రెడ్డి, నాజర్ పటేల్, మర్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, మల్లికార్జున్, గోవింద్, బాబూరావు, విఠల్ జిల్లా కార్యదర్శులుగా అశోక్ కుమార్, చంద్ర ప్రకాష్, రాంతీర్థ్ నర్సింలు, సుమలత, బాణోత్ రవీందర్, మేకల శ్రీనివాస్, మహేశ్వర్ రావు, రాధ, శ్రీనివాస చార్యులు, జగన్నాథం, రాష్ట్ర కౌన్సిలర్లుగా సంజీవయ్య, సునీతా ఖన్న, రాజారెడ్డి, లక్ష్మయ్య యాదవ్, శ్రీనివాస్, భవాని, నాగేశ్వర్, జీవన్ రావు, రాంచందర్ భీంవంశి, గీతా మాలిని, భాస్కర్, కమ్రొద్దీన్, వెంకట్ రాథోడ్, సుభాష్ బాబు, భూమి శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నాగన్న, సభ్యులుగా ఆనందం, బి. రాములు, అకడమిక్ సెల్ కన్వీనర్‌గా సాయిలు చారీ, సభ్యులుగా ఆనందం, పుండరీకం జీవోల కమిటీ కన్వీనర్‌గా ఇర్షాద్, సభ్యులుగా సామ్య నాయక్, దేవి సింగ్, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా వేణుగోపాల్, సభ్యులుగా పద్మావతి, వినయ పాటిల్, కల్చరల్ కమిటీ కన్వీనర్‌గా జయపాల్, సభ్యులుగా రఘురామ్ రెడ్డి, యాదగిరీలు ఎన్నికైనారు.

# సురక్ష బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**పెబ్బేరు నవంబర్ 18 (జనం సాక్షి)**

జీవిత ప్రమాద బీమా పథకాలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి సలోమీలు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశాల మేరకు సోమవారం పెబ్బేరు పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి సెలవులు ప్రజలకు జీవిత బీమా మరియు ప్రమాద బీమా పథకాల గురించి అవగాహన కల్పిస్తూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసుగల బ్యాంకు ఖాతాదారులకు మరియు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వార్షిక ప్రీమియం 436 రూపాయలకే రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని ఇందులో 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు ఈ పథకంలో అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగింది. మీ తర్వాత మీ కుటుంబ సభ్యులకు ఈ ప్రీమియం సంబంధించిన బీమా అవగాహన కల్పిస్తూ మహిళల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శక్తి పథకాలను అమల్లోకి తీసుకురావడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మహిళలు ఏ సమయంలోనైనా ఇబ్బందుల్లో ఉన్నట్లయితే 181 హెల్ప్ లైన్ నెంబర్‌కి కాల్ చేసి సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, మున్సిపల్ ఎంపీసీ రాధా, మున్సిపల్ సంఘాల అధ్యక్షురాలు జ్యోతి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి దామోదర్‌కు ఆహ్వానం

**వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18( జనం సాక్షి )**


వీరశైవ లింగాయత్ సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆహ్వానించడం జరిగిందని వీరశైవ లింగాయత్ సమాజం నూతన జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 24 న ఆదివారం జరగబోయే సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి అలాగే కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని ఆహ్వానించడం జరిగిందన్నారు. కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరు అవుతానని మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ పెద్దలు సిఎచ్ బస్వరాజు అడ్వకేట్, శివ చంద్ర కుమార్ పాటిల్, నాయికోటి రామప్ప, జిల్లా సమాజం గౌరవ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోళ్ల చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, మాజీ రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ప్రసాద్, కోశాధికారి పోలీసు సంతోష్ పాటిల్, యూత్ అధ్యక్షులు కంది మల్లికార్జున్, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, మనీష్ పాటిల్, ప్రాత్రికేయులు అశోక్ బాబు, శివకుమార్, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గౌరె గట్టు శారద, వసంత పాల్గొన్నారు.



## వెనుకబడిన ముస్లింలకు న్యాయం చేయండి

**బీసీ కమిషన్‌కు నివేదించిన ఆల్ మెవా**

**వనపర్తి,నవంబర్18(జనంసాక్షి):**



T.ALLMEWA

TELANGANA ALL MINORITY EMPLOYEES & WORKERS ASSOCIATION

స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా 15 శాతము ఉన్న వెనుకబడిన ముస్లిం లకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ బీసీ కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.ఈ రోజు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల గుర్తింపు కమిషన్ శ్రీ బోసాని వెంకటేశ్వర రావు ను కలిసి తన వాదన వినిపించారు.రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలలో 50 వెనుకబడిన కులాలు ఉన్నాయని, వీటిలో 30 దాకా సంచార తెగలు ఉన్నాయని, వీరిని ఎస్టీలుగా, మిగిలిన 20 కులాలను బీసీలుగా గుర్తించి వెనుకబడిన ముస్లింలకు 15 శాతము రిజర్వేషన్లు పెంచాలని, ప్రస్తుతం 514 ఎం పీపీలు, 32 జిల్లా పరిషద్ చైర్మన్లు, 12769 సర్పంచులు ఉన్నారని, వీటిలో వెనుకబడిన ముస్లింల ప్రాతినిథ్యం శూన్యంతో సమానమని ఇది రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని అన్నారు. వెనుకబడిన ముస్లింలు అందరికీ ఓబీసీ స్టేటస్‌తో పాటు దళిత హోదా కల్పించాలని వివరాలతో కూడిన విజ్ఞాపన పత్రం అందజేశారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**చేర్యాల నవంబర్ 18 (జనంసాక్షి) :**



చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి అంగడి బజారు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.. చేర్యాల ప్రాంత నాలుగు మండలాలు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు దూళ్మిట, చేర్యాల టౌన్ 12 వార్డులు, 53 గ్రామాలు, సుమారు రెండు లక్షల జనాభా గల చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని అధికార కాంగ్రెస్ పార్టీ చేర్యాల రెవెన్యూ డివిజన్ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, రేపాక కుమార్, మోకు ఇంద్రం, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, బాలస్వామి, చక్రపాణి, తాడూరి భరత్, తాడూరి ప్రశాంత్, టౌన్ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, ఎర్ర బోసు అశోక్, ఎండీ. హస్గర్, ఆముదాల రంజిత్ రెడ్డి, నూర్ బి, ఎండి.ఎజాస్, గుండ్ర రవీందర్, గర్నపల్లి చంద్రం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ

**కృష్ణ, నవంబర్ 18 (జనం సాక్షి)**

మండలం ముడుమాల్ గ్రామం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శేఖర్ సమక్షంలో దాదాపు 200 మంది విద్యార్థులకు ఫోటో ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. విద్యార్థులంతా పాఠశాల యూనిఫాంలో టై, బెల్ట్, బ్యాడ్, ఐడెంటిటీ కార్డులను ధరించి ప్రతి రోజూ బడికి హాజరు కావాలని సూచించనైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, విద్యావాలంటీర్ శ్రావణి, పాఠశాల సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి

### వడ్ల కొనుగోల కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ నవంబర్ 19 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ వడ్ల కొలుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మాలని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు వెంకటయ్య, ఫరీద్, సీఈవో వెంకటరెడ్డి, స్థానిక మాజీ తాజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# బిసి డెడికేటెడ్ కమీషన్ సమావేశంలో పాల్గొన్న వనపర్తి జిల్లా రజక సంగం జిల్లా అధ్యక్షులు

**ఖిల్లా ఘనపురం నవంబర్ 18 (జనం సాక్షి)**



ఖిల్లా ఘనపురం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బిసి, డెడికేటెడ్ కమిషన్ సమావేశం సోమవరం మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగినది. స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతుల ఉమ్మడి పాలమూరు జిల్లాల బహిరంగా విచారణ ప్రజాభిప్రాయ సమావేశంలో వనపర్తి జిల్లా రజక సంగం తరపున జిల్లా అధ్యక్షులు దేవరకొండ విజయ్ పాల్గొని వెనుక బడిన తరగతుల కులాల వారికి స్థానిక సంస్థల ఎన్నికల వారి రిజర్వేషన్‌లపై జరిగిన అభిప్రాయాల పై ముఖ్య అతిథి బుసారం వెంకటేశ్వర్ రావుకు వివరించడం, వినతి ,ద్వారా తెలపడం జరిగిందని విజయ్ అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతుల కులాల వాళ్ళు సామాజికంగా రాజకీయపరంగా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో బి, సి,లా పత్ర ప్రధానమైనది, అని ప్రతి గ్రామంలో గ్రామ జనాభా ప్రతి పదికన ప్రతి కులం వారికి స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించాలని, అన్ని కులాల వారిని రాజకీయంగా ఎదుగుదలకు ప్రభుత్వం ప్రోత్సాహించాలని డెడికేటెడ్ చెర్మన్ బుసాని వెంకటేశ్వర రావుకు తెలపడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయ్, వనపర్తి జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి బీరం సుబ్బ రెడ్డి, జిల్లా గౌరవ సలహాదారులు నీలం లక్ష్మయ్య ,ఉప్పరిపల్లి రాములు, వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, బిసి ,సమాజ్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి వరంగల్ సీఎం సభను జయప్రదం చేయండి

**చేర్యాలలో కాంగ్రెస్ పార్టీ సమావేశం**

**చేర్యాల నవంబర్ 18 (జనంసాక్షి) :**

నేడు వరంగల్‌లో జరిగే సీఎం సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ము రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డిలు తెలిపారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం చేర్యాల మండల,టౌన్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దొరల పాలన విముక్తి అయి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించడంలో ప్రజలకు అనుగుణంగా ఏర్పడిన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు 110 కోట్ల డ్వాక్రావడ్డీలేని రుణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 వంట గ్యాస్, 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50,000 ఉద్యోగాలు ఇచ్చి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నేటి వరంగల్ సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, ఆది శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్,



ముస్త్యాల యాదగిరి, కర్ర సంతోష్ రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అందె నాని, ఏఎంసీ డైరెక్టర్ సింగపాక కుమార్, వజ్రోజు శంకరాచారి, ఎండి.జహురుద్దీన్, వెలుగల శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి, రాజయ్య, రాజేష్, కనకయ్య, బాలయ్య, పాల్గొన్నారు.



## ఎస్ఎన్ఎస్ కంపెనీపై ఎమ్మెల్సీ చల్లా,ఎమ్మెల్యేకు ఫిర్యాదు!

### ఎస్ఎన్ఎస్ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని ఫిర్యాదు!

**మానవపాడు, నవంబర్ 18 (జనం సాక్షి)**

ఎస్ఎన్ఎస్ కంపనీ ద్వారా వెదజల్లుతున్న విషపూరితమైన కాలుష్యాన్ని నివారించాలనీ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీ యాజమాన్యంపై చర్యతీసుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ని సోమవారం కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ..మా జీవించేహక్కును కాలరాస్తున్న ఎస్ఎన్ఎస్ ని కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని..ఇటిక్యాల ఉమ్మడి మండల తాజా మాజీ ఎంపిపి భర్త శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు మూడు గ్రామాల తాజా మాజీ జింకలపల్లి మాజీ సర్పంచ్ ఈదన్న, మాజీ జడ్పీటీసీ సత్య రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, వీరబాబు, శేషు, నారాయణ,బోయ మద్దిలేటి, శివ గోవింద్, చిన్న మద్దిలేటి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చందన వదనుడికి.."చతుర్థి పూజలు"..!

### రేజింతల్.."స్వయంభూను దర్శించుకున్న భక్తులు"..!

**న్యాల్ కల్, నవంబర్ 18, (జనం సాక్షి) :**



స్వయంభూగా కొలువు దీరి, భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ.. ఉమ్మడి రాష్ట్రం లోనే రెండవ కాణిపాకం క్షేత్రంగా విరాజిల్లుతున్న స్వయంభు శ్రీ సిద్ది వినాయకున్ని భక్తులు దర్శించుకున్నారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభు శ్రీ సిద్ది వినాయకున్ని సోమవారం సంకష్ట చతుర్థి పర్వదినం శుభసందర్భంగా పార్వతి తనయుడు చందన వదనుడిని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. శ్రీ సిద్ది వినాయక క్షేత్రం వేద పండితులు మోహన్ జోషి, ప్రకాష్ జోషి, తదితరులు గణనాథున్ని చందనం, వివిధ రకాల పుష్పాలు, పచ్చని గరుక, తదితరా లతో నయనానందకరంగా అలంకరించి తెల్లవారు జామున్నె ప్రత్యేక అర్చనలు చేపట్టారు. స్థానిక భక్తులతో పాటు జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, బీదర్ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. వందల సంఖ్యలో పలువురు భక్తులు పాదయాత్రగా వచ్చి దర్శించుకున్నారు. భక్తుల దర్శనార్థం కోసం ఉచిత, లఘు, ప్రత్యేక, శీఘ్ర దర్శనాలను ఏర్పాటు చేశారు. భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. ఉదయం చలి తీవ్రత అధికంగా ఉండడంతో భక్తుల రద్దీ తగ్గింది.

## వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

**రాయికోడ్ నవంబర్ 18 (జనం సాక్షి)**



కార్తీక మాసం పురస్కరించుకొని రాయి కోడ్‌లో గల వీరభద్రేశ్వర స్వామికి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. వీరభద్ర స్వామి భక్తులచే విశేష పూజలు అందుకున్నారు. కార్తీక మాసం సోమవారం సందర్భంగా వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం భక్తులకు కిటకిటలాడింది ఈ మాసంలో వివాహాలు కూడా అధికంగా జరగడంతో నూతన వధూవరులు కూడా అధిక సంఖ్యలో వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు .ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరంభక్తులకుఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఇందూరి కృష్ణ, అర్చకులు వీరుస్వామి, రుద్రయ్య స్వామి, మల్లికార్జున స్వామి, బసవరాజ్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్తీకమాస వనభోజన కార్యక్రమాలు

**సిద్దిపేట టౌన్ నవంబర్ 18 (జనం సాక్షి)**

కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని సిద్దిపేట మండలం తడ్కపల్లిలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ శ్రీరామ ఆశ్రమంలో సోమవారం రోజున కార్తీక వన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆశ్రమంలో కమిటీ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులతో లింగాభిషేకాలు, దీపారాధనలు, గోపూజ కార్యక్రమాలు కన్నులపండుగగా నిర్వాహించారు అనంతర అన్న ప్రసాద వితరణతో కార్యక్రమాలను ముగించారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం, జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ఉపాధ్యక్షులు బత్తుల నారాయణ, జిల్లా సహ కార్యదర్శి వీర రెడ్డి, పాఠశాల సహ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ జోషి ,ప్రధానాచర్యులు, ఆచార్యులు, మతాజీలు, విద్యార్థులు, అతిథులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ అగ్రహారంలో ఉచిత పశు వైద్య శిబిరం

**తూప్రాన్ నవంబర్ 18( జనం సాక్షి):**

మనోహరాబాద్ మండలంలోని వెంకటపూర్ అగ్రరం గ్రామంలో పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు పశువైద్యా శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ తిరుపతి పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మి తెలిపారు. వివిధ గర్భకోశ వ్యాధులనులను గుర్తించి చికిత్స చేశామని 50 పైగా ఆవులలో 40కి పైగా నల్ల పశువులలో చికిత్స తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగాపశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు ఊచితంగా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, సహాయ సంచాలకుడు ,డాక్టర్ జి లక్ష్మి, పశువైద్యాధికారి, సత్యనారాయణ, గోపాలమిత్ర పర్యవేక్షకుడు, పశు వైద్య సిబ్బంది, కృష్ణ కుమార్, రాజిరెడ్డి లింగమూర్తి, అమరావతి గోపాలమిత్రులు రామస్వామి, శేఖర్ శ్రీనివాస్ సిబ్బంది జహీదా, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు

# సైబర్ క్రైమ్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

### మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ

**వనపర్తి,బ్యూరో నవంబరు 18( జనంసాక్షి)**



బాల్య వివాహాల వల్ల బాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని, 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల బాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని, 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ, అలా లేని పక్షంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా చర్య శిక్షకు గురవుతారని తెలిపారు. సైబర్ క్రైమ్ లో భాగంగా చాలామంది విద్యార్థులు సోషల్ మీడియాలో ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్‌లో అజాగ్రత్తగా ఫోటోలను షేర్ చేయడం వల్ల సైబర్ నేరగాలు వాటిని తమ కనుకూలంగా మార్చుకుంటూ అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తారని కాబట్టి అమ్మాయిలు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సోషల్ మీడియాలో వివిధ లింక్స్ పంపించి ఇబ్బందులకు గురి చేస్తారని, ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ ఎలాంటి లింక్స్ వచ్చినా కూడా వాటిపైన క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, బాల కార్మిక నిర్మూలన 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం పై విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందిస్తూ మహిళా సాధికారిక కేంద్రం సుమ క కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనల్ లెటర్స్ సుమ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన మద్దూరు విద్యార్థులు

**మద్దూర్ నవంబర్ 18 (జనం సాక్షి)**

మద్దూరు మండల కేంద్రంలోని చాణక్య పాఠశాల విద్యార్థులు మక్తల్ లో ఆదివారం జరిగిన కరాటే టోర్నమెంట్‌లో పాల్గొనడం జరిగింది. అందులో పిల్లల ప్రతిభను బట్టి అందరూ ఎల్లో బెల్ట్ కి సెలక్ట్ అయ్యారని, అందులో నుండి ఒక విద్యార్థి గ్రీన్ బెల్ట్ సెలక్ట్ అవ్వడం, ప్రమోషన్ రావడం జరిగిందని చాణక్య పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మప్ప, పాఠశాల ప్రిన్సిపాల్ ఇర్ఫాన్ మరియు పాఠశాల యజమాన్యం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ చాణక్య స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు విధిగా హాజరుకావాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్

**సిద్దిపేట టౌన్ నవంబర్ 18 (జనంసాక్షి)**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సదర్ సమ్మేళన నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా గొల్లబాలప్ప

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 25న జరిగే సదర్ ఉత్సవాల కోసం యాదవ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక సిటిజన్స్ క్లబ్‌లో ఉత్సవ కమిటీనీ ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగా గొల్ల బాలప్ప, కన్వీనర్‌గా రఘువీర్ యాదవ్‌ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా గోపాల్ యాదవ్ , ఉప కోశాధికారిగా చెన్నప్ప యాదవ్ ,కో కన్వీనర్లుగా కే తిరుపతి యాదవ్, గొల్ల కృష్ణయ్య యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్, జాయింట్ కన్వీన ర్లుగా అంజి యాదవ్ ,మన్నే బసవరాజ్ యాదవ్, చెన్న కేశవులు యాదవ్ ,కార్యని ర్వాహక సభ్యులుగా శశి కాంత్ యాదవ్, జి. చిన్నయ్య యాదవ్‌లతో పాటు జిల్లాలోని అన్ని మండలాల యాదవ మహాస భ మండల అధ్యక్షులతో కలిసి మండలా నికి ఇద్దరి చొప్పున సభ్యులు గా ఎన్నుకున్నారు.



## అంబేద్కర్ నగర్‌లో న్యూస్ రీడింగ్ రేడియో స్టేషన్ ప్రారంభం

**మఖ్తల్ నవంబర్ 18 (జనంసాక్షి)**

మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహిస్తున్న విలేజ్ లర్నింగ్ సర్కిల్ విద్యార్థుల ఆధ్వర్యంలో న్యూస్ రీడింగ్, రేడియో స్టేషన్ ను ఫ్యూచర్ టెక్ ఫౌండేషన్ చైర్మన్ రాణి, లీగల్ ఆఫీసర్ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రేడియో స్టేషన్ ద్వారా ప్రతి రోజు విద్యార్థుల ద్వారా వార్త పత్రికలను చదివి వినిపించడం అలాగే విద్య, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం న్యూస్ రీడింగ్ ప్రాజెక్టు కు మైక్ స్పీకర్స్ ఇతర సమగ్రీ అందించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాణి, కవిత, రాము, రవి, రోహిత్, మారుతీ, లిక్కి రాజ్‌లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి

**సిద్దిపేట బ్యూరో నవంబర్ 18 (జనం సాక్షి )**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి ఇండియా) రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6వేల కు పెంచుతామని, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ అధికారం లోకి వచ్చి 12 నెలలు



కావస్తున్న పించన్ పెంపు పై మాట్లాడక పోవడం భాదకరం అన్నారు. దివ్యాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని,అలాగే వారికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. త్వరలో డిసెంబర్ 3న జరగబోయే ప్రపంచ వికలాంగుల దినోత్సవ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొని 6 వేల పెన్షన్ పెంపుపై ప్రకటన చేయాలనీ డిమాండ్ చేశారు.కార్యక్రమం లో భాగంగా ఎన్‌పిఆర్‌డి ఇండియా నూతన జిల్లా అధ్యక్షులుగా జెరిపోతుల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిద్ధిపేట జిల్లా ఇంచార్జిగా పర్స ఆంజనేయులు ఎన్నికైయ్యారు. ఈ సదస్సులో నాగమల్ల శ్రీనివాస్, గూడూరి దుర్గయ్య, కాత్యం బాలకృష్ణ, మేకల ఆండాలు, యాదగిరి, సైన్యం యాదగరి, అనిల్, బాను, రెడ్డబోయిన బాలరాజు, మంకిని లింగం, సాగర్, ప్రసాదు వికలాంగులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ దేవేందర్‌కు ఎస్సైగా ప్రమోషన్

### మచ్చలేని పోలీస్‌కు అందని ఉత్తమ ఆఫీసర్ అవార్డు

**వనపర్తి బ్యూరో నవంబర్18( జనంసాక్షి)**
వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏఎస్ఐ)గా పనిచేస్తున్న బి ,దేవేందర్‌కు ఎస్సైగా ప్రమోషన్ లభించింది, ప్రస్తుతం ఆయన ట్రైనింగ్ లో ఉన్నారు, పోలీస్ డిపార్ట్మెంటులో ఎలాంటి మచ్చలేని అధికారిగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కాక రాష్ట్రంలోనే బి, దేవేందర్ పోలీస్ శాఖలో ఎంతో మంచి పేరు పొందినప్పటికీ ఇప్పటివరకు ఆయన పదవీ విరమణ పొందే సమయం దగ్గర వచ్చినా కూడా పోలీస్ శాఖ నుంచి



ఎలాంటి ప్రశంసా పత్రాలు అవార్డులు, ఉత్తమ పోలీస్ ప్రశంసలు ఏనాడు కూడా ఇప్పటివరకు అందుకోకపోవడం బాధాకరం ప్రతి అవసరం ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన సందర్భంగా పోలీస్ శాఖలో ఇతర శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా హైదరాబాద్ నగరంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాలు అవార్డులు అందజేయడం సర్వసాధారణం కానీ ఏ రోజు కూడా పోలీస్ శాఖ నుంచి బి దేవేందర్ ప్రశంస పత్రాలు గాని సన్మానం గాని పొందలేదు బి దేవేందర్ అంటేనే పోలీస్ డిపార్ట్మెంట్లో ఎంతో పేరు ఉంది అవినీతి అంటే సహించని దేవేందర్ ఈరోజు వరకు తన శక్తి మేరకు ఇతరులకు పోలీస్ స్టేషన్ కు బాధలతో వచ్చే బాధితులకు భరోసాగా నిలిచి తన సొంత ఖర్చులతో ఆదుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి, ఇలాంటి పోలీస్ అధికారి ఎస్సైగా ప్రమోషన్ పొందడం గర్వకారణం బి దేవేందర్ స్వగ్రామం కర్నూలు జిల్లా పత్తికొండ గ్రామం తెలంగాణ మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో మానపాడు, పాన్ గల్, ఆత్మకూర్, వంగూర్, వనపర్తి రూరల్, తదితర పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ ఆ తర్వాత ఏఎస్ఐ ప్రస్తుతం ఎస్సైగా ప్రమోషన్ పొందారు, నిజాయితీపరులకు మచ్చలేని అధికారులకు అవార్డులు ప్రశంస పత్రాలు రాకపోవడం వల్ల ప్రతి ఒక్కరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, చివరిగా పదవి విరమణ పొందే వరకు కనీసం ఇలాంటి పోలీస్ అధికారికి ప్రశంస పత్రం అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు,

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ప్రభుత్వం నిర్ణయం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఈ నెల 20 న నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఏడాదిలో అమలైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించి, ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళా బృందాలతో వివిధ కార్యక్రమాలను చేపట్టిందని, ప్రతీ జిల్లాలో వరుస కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్న ప్రభుత్వం ఈ నెల 17 నుంచి డిసెంబర్ 7 వరకు వివిధ జిల్లాల్లో కళాబృందాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రచారం



చేయనున్నారని తెలిపారు. ఇందుకు గాను సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య ఆద్వర్యంలో పుంజల ఒకటో బృందం ,అంతడుపుల నాగరాజు ఆద్వర్యంలో రెండవ బృందం వివిధ జిల్లాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఇందులోభాగంగా ఆదివారం మొదటి బృందం రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ లో, రెండవ బృందం సంగా రెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగి పేటలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. నారాయణపేట జిల్లాలో ఈ నెల 20 న నారాయణ పేట లోని అంజనా గార్డెన్‌లో ప్రజా పాలన విజయోత్సవాలు, కళాబృందం ప్రదర్శన"నిర్వహిస్తారు. ప్రతిష్టాత్మక పథకాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పంట రుణాలమాఫీ, ఉద్యోగాల భర్తీ, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన వంటి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని, అలాగే రైతుభరోసా, స్కిల్ యూనివర్సిటీ, ఎస్‌హెచ్‌జీ మహిళలకు రుణాలు వంటి పథకాలపై దృష్టి పెట్టిందని,ఈ పథకాల ద్వారా పొందుతున్న లబ్దిని ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లేందుకు ఈ విజయోత్సవాలు చేపట్టారని కలెక్టర్ పేర్కొన్నారు.

### టిపిసిసి అధ్యక్షుని సన్మానించిన పట్నం సుభాష్

**సదాశివపేట నవంబర్ 18 (జనం సాక్షి).**
సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు రాష్ట్ర మాజీ బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్ మర్యాద పూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేలా కృషి చేస్తామన్నారు.





# ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో గ్రూప్-3 పరీక్షలు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కాగా సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 4024 మంది అభ్యర్థులకుగాను2331 మంది హాజరు కాగా, 1693 మంది గైర్హాజరు అయ్యారని, సగటున 58 శాతం హాజరు నమోదయ్యిందని ఆమె వెల్లడించారు. రెండో రోజు జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



# భారీ మొత్తంలో గుట్కాల డంప్ స్వాధీనం

### ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం భారిగ నిల్వ ఉంచిన నిషేధిత గుట్కా పాకెట్లాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సత్యసాయి కాలనీకి చెందిన పూరి శ్రీధర్ శెట్టి రేకుల షెడ్డులో నమ్మదగిన సమాచారం మేరకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను (విమల్, సాగర్) లను నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా అట్టి గుట్కా ప్యాకెట్ల విలువ 6 లక్షల 30 వేల 480రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. గుట్కా సంచులను పోలీస్ స్టేషన్కు తరలించి పూరి శ్రీధర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం నిషేధించినటువంటి గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, ప్రజలకు అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



# కస్తూరిబా పాఠశాలకు రూ. 15వేలు వితరణ

**మల్దకల్ నవంబర్ 18(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు మాజీ జెడ్పిటిసి అమరవాయి మురళీధర్ రెడ్డి రూ.15వేలు విరాళం అందజేశారు. పాఠశాలలోని వంటగది, కిటికీలు ఇతర మరమ్మతులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు.దాతలు సాయంతోనే పాఠశాలలు మెరుగు పడుతున్నాయని, ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల పాఠశాలలు అభివృద్ధి వెనుకబడి పోతున్నాయి. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### చారకొండ ఏపీఎం బాలచందర్

**చారకొండ, నవంబర్ 18 (జనంసాక్షి)**

మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం బాలచందర్, స్త్రీనిధి మేనేజర్ శేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనంలో ఇందిరా మహిళ శక్తిలో అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలకు కల్పిస్తున్న వివిధ రకాల పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్త్రీనిధి, బ్యాంక్ రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు విడతల వారిగా చెల్లించాలని, పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వివిధ పథకాలపై వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గోరెటి సత్యమ్మ, కార్యదర్శి అలివేలు, కోశాధికారి నిర్మల, సీసీలు విమల, మాధవి, ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతుల వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలి

### మండల పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్

**చారకొండ, నవంబర్ 18 (జనంసాక్షి)**

పాడి పశువుల వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ పశుధాన్ అనే యాప్ లో రైతుల వివరాలు, పశువులు, గొర్రెలు, కుక్కలు, కోళ్ల తదితర వివరాలను ఆన్ లైన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పశువుల వివరాలను ఇచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వీఎల్వో షేక్ మధర్, ఎల్ఎస్ఏ వెంకటేశ్వర్లు, ఓఎస్ శివరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్‌లో గ్రూప్-3 పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లాలో గ్రూప్-3 పరీక్షల రెండవ రోజు సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీ హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు తీసుకున్న చర్యలను ఆమె సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలు చేసి పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేశామని ఎస్పీ తెలిపారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ముఖ్యం

**మక్తల్ నవంబర్ 18 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణ కేంద్రంలోని రాయల్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో డ్రాగన్ శోటో ఖాన్ కరాటే-డు -స్పోర్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టులో దాదాపుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి 1400కు పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ బెల్ టెస్ట్‌లో ఎల్లో కలర్ 700, గ్రీన్ కలర్ 100, ఆరెంజ్ కలర్ 100, బ్లూ కలర్ 125, మెరూన్ కలర్ 100, బ్రౌన్ కలర్ 125, మరియు కొత్తగా బ్లాక్ బెల్ట్స్ అయినా 50 మంది విద్యార్థులకు బెల్ట్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి అతిథులు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన సమాజంలో పేరు ప్రాఖ్యాతలు వస్తాయని, శరీర దారుఢ్యముతో పాటు చదువులో చురుకుదనము క్రమశిక్షణ ఇవన్నీ అలవాడతాయని వారు తెలియజేశారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్ వారి బృందానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్, రైన్బో పాఠశాల ప్రిన్సిపల్ షఫీ, స్వాతి, మహమ్మద్ బిలాల్, రహీం పటేల్, కో ఆప్షన్ నెంబర్ శంషుద్దీన్, కరాటే చీఫ్ ఎగ్జామ్



మీద అమ్రేష్, సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, వైస్ ప్రెసిడెంట్ కె అంజన్న ప్రసాద్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, కరాటే మాస్టర్లు శేఖర్, వెంకటేష్, మౌనిక, అశోక్, తాయప్ప, అర్పుత్, మోసిన్, ధరణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అవధూత స్వామి వారి ఆరాధన మహోత్సవాలు ప్రారంభం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్‌లో గల సద్గురు అవధూత నరసింహ స్వామి వారి 133వ ఆరాధన మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలను మఠం కమిటి సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాకడ హారతి, మహా రుద్రాభి షేకం,గణపతి నవగ్రహ



పూజ, గురు గాయత్రి యజ్ఞం, నైవేద్యం మహా మంగళహారతి మధ్యాహ్నం 12గంటలకు అన్నప్రసాద వితరణ గుజరాత్‌కు చెందిన భరుచ్ మాత మరియు విజయవాడ కుంచెందిన బాల అవధూత ప్రకాశనంద సరస్వతి స్వామి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పట్టణ ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు

## పాఠశాలలో వాటర్ ప్లాంటు ఏర్పాటుకు

### సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు హామీ

**చారకొండ, నవంబర్ 18 (జనంసాక్షి)**

మండలంలోని జూపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తానని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల



ఉపాధ్యాయులు వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలని కోరగా తన సొంత ఖర్చులతో రెండు, మూడు రోజుల్లో ప్లాంటు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తన వంతుగా అభివృద్ధి సహకరిస్తానని చెప్పారు. ఆయన వెంట ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్, నాయకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎం వినోద్ కుమార్ ఉదారత

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

**మాగనూర్ నవంబర్ 18 (జనం సాక్షి):**

మండలంలోని బైరంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ తన ఉదారత చాటుకున్నారు.సోమవారం ఆయన తను పనిచేస్తున్న బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రభుత్వ పాఠశాల పిల్లల కోసం స్వయంగా ప్రత్యేకంగా రూపొందించిన 3వేల రూపాయల విలువ గల తెలుగు, ఇంగ్లీష్, గణితం వర్క్ బుక్, మెటీరియల్‌ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో అందజేసినట్లు తెలిపారు.

## చెట్లు నరికారు.. కొమ్మలు తరలించడం మరిచారు

### విద్యుత్ ఏఈ తీరుపై కాలనీవాసుల ఆగ్రహం

**వనపర్తి బ్యూరో నవంబర్18 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల వెనకాల నంది హిల్స్ కాలనీలో గత రెండు రోజుల క్రితం కరెంటు తీగల కింద ఉన్న చెట్లను నరికి కొమ్మలను తరలించడంలో ఎలక్ట్రిసిటీ ఏఈ రాజా గౌడ్ అలసత్వం వహించారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలోని రోడ్డు వెంట ఉన్న చెట్లను ఇప్పుడి



ముబ్బడిగా కూలీలతో నరికించి వైపై తీగలు, స్టార్ వైర్లు తెగిపడినా పట్టించుకోలేదని ఆరోపించారు. అలాగే రోడ్డు వెంట ఉన్న చెట్ల కొమ్మలను నరికి నడిరోడ్డుపై వదిలేయడంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతో ఎదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈ రాజా గౌడ్ ను సంప్రదించగా ఇండ్లలో నివాసం ఉండేవారు తీసేయాలని అంతకంటే మేము చేసేది ఏమీ లేదంటూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో వారు ఒకింత అసహనానికి గురయ్యారు. ఏఈ రాజా గౌడ్ తీరు విద్యుత్ శాఖలో కూడా బాగోలేదని సంబంధిత అధికారులకు కొందరు పత్రికా ప్రతినిధులకు చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే రాజా గౌడ్‌ను వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేసి నూతన ఏఈని తేవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

# ఈ నెల 21 నుండి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (జనం సాక్షి )**

పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 21 ,22, 23 తేదీలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి స్థానిక సెయింట్ ఆంటోని ఉన్నత పాఠశాల శాంతినగర్ లో 11 కమిటీల కన్వీనర్లు కో కన్వీనర్లతో రెండవ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెయింట్ ఆంథోని శాంతినగర్ పాఠశాలను గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించడం జరిగినది ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 11 కమిటీలకు సంబంధించి ముందస్తుగా ఎలా సన్నద్ధం అయ్యారో ఒక్కో కమిటీ వారితో మాట్లాడడం జరిగిందన్నారు. 21వ తేదీ రోజు వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉదయం 7:30 నుండి ప్రారంభం అవుతుందని విద్యార్థులందరూ కూడా తమకు సంబంధించిన సబ్ టీం వారిగా కేటాయించబడిన కౌంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా కరెంటుకు సంబంధించిన ఎగ్జిబిట్స్ ఉన్నవారు ఎక్స్టెన్షన్ బాక్స్ తమతో పాటు తెచ్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, మాజీ సైన్స్ అధికారి విజయ్ కుమార్, నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహిర్ మండల విద్యాధికారి, ప్రింట్ అండ్ మీడియా కన్వినర్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.



## డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్‌ను కలిసిన నవీన్ వర్మ

**సంగారెడ్డి నవంబర్ 18 (జనంసాక్షి)**

సంగారెడ్డి డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ డాక్టర్ కె. వెంకటరమణను సోమవారం డాడీస్ రోడ్ డిస్ట్రిబ్యూటర్ బి. నవీన్ వర్మ మర్యాదపూర్వాగా కలిశారు.ఈ సందర్భంగా నవీన్ వర్మ డాడీ క్యూఆర్ స్టిక్కర్ గురించి వివరించారు. డాడీస్ క్యూఆర్ కోడ్ వాహనాల సేఫ్టీకి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి వాహనదారులు డాడీస్ క్యూఆర్ కోడ్ చదివినియోగం చేసుకోవాలని నవీన్ వర్మ కోరారు.



## ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఎమ్మెల్యేకు మెమరాండం అందజేసిన ఆశ వర్కర్లు

**మెదక్ బ్యూరో, నవంబర్ 18 (జనం సాక్షి ):**

ఎన్నికల్లో ఆశావర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నర్సాపూర్ నియోజకవర్గ ఆశా వర్కర్ల సంఘం సభ్యులు ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డికి నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా రూ.18000/బి ఇవ్వాలని, ప్రధానంగా ఉద్యోగ భద్రత ఇవ్వాలని, ఏ.ఎన్. ఎం. /జీ. ఎన్.ఎం/ పోస్టులకు సంబంధించి ఆశాలకి వెయిటేజీ మార్కులను వర్తింపు మరియు హెల్త్ కార్డులు , ఎక్స్ గ్రేషియా ను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల జిల్లా కార్యదర్శి బాసంపల్లి లత,జిల్లా కార్యదర్శి సంధ్యా రాణి,కోశాధికారులు ఫర్జానా బేగం,వెంకట లక్ష్మీ దదితరులు పాల్గొన్నారు.



## పూరి గుడిసె దగ్ధం

**వెల్దుర్తి నవంబర్ 18 (జనంసాక్షి)**

ప్రమాదవశత్తు విద్యుత్ శాఖకు గురై నివాస పూరి గుడిసె దగ్ధమైన సంఘటన సోమవారం ఉదయం వెల్దుర్తి మండలంలోని చర్లపల్లి తాండాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లి తండా కు చెందిన కేతావత్ గోపాల్ అనే వ్యక్తికి చెందిన గుడిసె ఈరోజు ఉదయం 9 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది ఆ సమయంలో గుడిసెలో ఎవరూ లేనందువల్ల ఎలాంటి అపాయము జరగలేదు కాగా గుడిసెలోని పెట్టెలోగల గోపాలుకు చెందిన 20వేల రూపాయల నగదు, బట్టలు వంట సామాగ్రి బియ్యము నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయాయి అలాగే సేవాలాల్ మహారాజ్ ఆలయం కు సంబంధించి రూపాయలు 30 వేల తో తెచ్చిన సామాగ్రి గోపాల్ గుడిసెలో ఉండగా అది కూడా కాలిపోయింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# వెన్నెలకు శుభాకాంక్షల వెల్లువ

**శివ్వంపేట నవంబర్ 18 (జనంసాక్షి):**

ప్రజా యుద్ధనౌక దివంగత గద్దర్ కుమార్తె వెన్నెలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ సంస్కృతిక సారధి చైర్ పర్సన్‌గా నియమించడం పట్ల ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందారి గంగాధర్ సోమవారం తన అనుచర గణంతో కలిసి నగరంలోని వెన్నెల నివాసానికి చేరుకొని ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు



తెలియజేశారు. సంస్కృతిక సారధి చైర్మన్ పదవికి వెన్నెల వన్నె తీసుకురావాలని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన వారందరినీ, ఈ ప్రభుత్వం గుర్తించి పదవులు ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. వెన్నెలను కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, సూరారం స్వామి, గొల్లపల్లి పెద్ద నర్సన్న, రాజకుమార్ గౌడ్, నరేష్ యాదవ్, వెంకటేష్, మోహన్ నాయక్, దీటికాడి మహేష్, బిజీఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, బందారి సాయి కిరణ్, పెద్దపులి మహేష్, బందారి ఆంజనేయులు, గుర్రాల భూపాల్ తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# 33కెవి విద్యుత్ లైన్‌ను తొలగించండి

**ప్రజావాణిలో కలెక్టర్‌కు బాధితుల వినతి**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (జనం సాక్షి)**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ గ్రామానికి చెందిన జక్కుల నందకిషోర్ సోమవారం ప్రజావాణిలో 33 కెవి విద్యుత్ లైన్ సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన జక్కుల నీలావతి భర్త సంగమేశ్వర్ కు సంబంధించిన పట్టా భూమి సర్వేనెంబర్ 586 అఆఇ (1.12) భూమిలో 33 కెవి సబ్ స్టేషన్ పక్కన ఉన్నదన్నారు. తమ కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నామని, తమకు తెలియకుండా సబ్ స్టేషన్ వెల్లే విద్యుత్ వైర్లు మా భూమి ఒడ్డు నుంచి వేయకుండా భూమి మధ్య నుండి వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. విద్యుత్ వైర్లుతమ పొలం మధ్య నుంచి వెళ్లడంతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు తన తండ్రి విద్యుత్ డిపార్ట్మెంట్ వారితో మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. తమ సొంత భూమిలో నుండి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించడానికి ఆ శాఖ అధికారులు రూ. 11,30,847 ఈస్టిమెంట్ వేసి డబ్బులు కడితేనే వైర్లను తొలగిస్తామని చెబుతున్నారని అన్నారు. కావాలని తమ భూమిలోనుండి



విద్యుత్ వైర్లు వేసి తీసివేయడానికి డబ్బులు అడగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. హార్దిక ఇబ్బందులతో డబ్బులు కట్టే పరిస్థితిలో తమ కుటుంబం లేదని అధికారులు స్పందించి తమ భూమిలో నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 80 శాతం సర్వే పూర్తి

**తూప్రాన్ నవంబర్ 18(జనం సాక్షి):**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వే 80 శాతం పూర్తయిందని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టినటువంటి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ప్రక్రియలో బాగంగా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ఇప్పటివరకు 80.24% సర్వే పూర్తి అయిందని తెలిపారు. తూప్రాన్ పురపాలక



సంఘ పరిధిలో సర్వే చేయని కుటుంబాలు ఉంటే కమీషనర్ దృష్టి కి తీసుకురాగలరని సర్వే చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. సర్వే నిర్ణీత సమయం లో అందరికంటే ముందుగా సర్వే పూర్తి చేసిన ఎన్యుమరేటర్ సుజన్య అంగన్వాడి టీచర్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఆధ్వర్యం లో శాలువా తో సన్మానించి అభినందించారు. డేటా ఎంట్రీ కి కావాల్సిన సౌకర్యాలను ఆర్డిఓ పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ఏ ఈ అనురాధ పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా తిప్పారపు శ్రీనివాస్

**బెజ్జంకి,నవంబర్18,(జనం సాక్షి)**

మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా రేగులపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. సిపిఎం మండల కమిటీ సభ్యులుగా బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బండి చంద్రయ్య, బోనగిరి లింగం, ప్రభాకర్, మల్లేశం, తిరుపతి ఎన్నికయ్యారని పత్రికా ప్రకటన ద్వారా ఆముదాల మల్లారెడ్డి తెలిపారు.అనంతరం తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హమాలీ కార్మికుల హక్కుల కోసం, మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించి ప్రతి గ్రామంలో సిపిఎం పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.



## ఈ నెల 20న చలో లగచర్ల

### అక్రమ కేసులను ఎత్తివేయాలి

### గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రవీందర్

**హత్నూర, నవంబర్ 18 (జనం సాక్షి)**

వికారాబాద్ జిల్లా లగచర్ల గిరిజన రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు.రాజకీయ లబ్ది కోసమే కొందరు నాయకులు కుట్రపూరితంగా వ్యవహరించి రైతులను కేసుల్లో ఇరికించారని ఆయన ఆరోపించాడు. ఫోర్జరీ సంతకాలతో అమాయకులైన గిరిజన రైతులపై తప్పుడు కేసులు నమోదు చేసి జైల్లో పెట్టడం అన్యాయమన్నారు. పోలీసుల నిర్బంధంలో గిరిజన తాండాలు భయంతో వణికిపోతున్నాయన్నారు. పోలీసులకు భయపడి బాధిత మహిళలు, పిల్లలు పొలాల్లో,గుంటల్లో తల దాచుకుంటున్నారని వారన్నారు.భయం గుప్పిట్లో బతుకుతున్న లగచర్ల రైతు బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత గిరిజన సంఘాలపై ఉందన్నారు.అందుకు రేపు తలపెట్టిన ఛలో లగచర్ల కార్యక్రమానికి గిరిజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.





## బదిలీపై వెళ్తున్న ఎస్సైకి సన్మానం

**నాగల్గిద్ద నవంబర్ 18 (జనంసాక్షి)**

నారాయణఖేడ్ మండల్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి నారాయణఖేడ్ నుండి సంగారెడ్డి రూరల్‌కి బదిలీపై వెళుతున్నందున సోమవారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ విద్యాచరణ్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎక్కడికి వెళ్లినా మీ నారాయణఖేడ్ ప్రాంత ప్రజలను మరువను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి,మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, ప్రశాంత్ పటేల్, బక్షిరాం, నారాయణఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు, ఏకనాథ్, షాహిద్ ఉన్నారు.

# ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలి

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (జనంసాక్షి)**

మరుగుదొడ్లు వినియోగించడం మహిళల ఆత్మ గౌరవం కి ప్రతీక అని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మరుగుదొడ్డి-మన ఆత్మ గౌరవం అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన మరుగుదొడ్డి -మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈనెల 19 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చడానికి అనేక చైతన్య నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పాఠశాలల్లో ఇతర విద్యా సంస్థల్లో మహిళా స్వయం సహాయక




సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వహించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వారికి నూతన మరుగుదొడ్ల నిర్మాణం కోసం మంజూరు చేసి వారు మరుగుదొడ్లు నేర్పించుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామంలో చేసుకోవాలన్నారు. కళాజాత బృందాలతో గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఓడిఎఫ్ పై అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న మరమత్తుల కారణంగా మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటికి మరమ్మతులు చేపట్టి వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రజా శౌచాలయాలు అవసరమైన చోట నూతనంగా నిర్మించాలన్నారు. ఆయా గ్రామాలు పట్టణాలలోని ప్రజా షోచాలయాలు,సామూహిక మరుగుదొడ్లను సుందరీకరించాలని అలా సుందరీకరించిన వాటికి జిల్లా మరియు మండల స్థాయిలో బహుమతులు అందజేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జ్యోతి, జెడ్పి సీఈవో ,జానకిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గైర్హాజర్ కాకుండా తల్లిదండ్రులు సహకరించాలి

### ఎంఈఓ బుచ్చా నాయక్

**శివ్వంపేట నవంబర్ 18 (జనంసాక్షి) :**

తమ పిల్లలు పాఠశాలలకు గైర్హాజర్ కాకుండా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, విద్యాశాఖకు సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని గ్రామాలైన ఎస్సీ, కొత్త కాలనీలు, దేవమ్మ గూడెం, టిక్యా తాండలకు వెళ్లి ఇటీవల తరచూగా గైర్హాజరు అవుతున్న ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇండ్లకు నేరుగా వెళ్లి, ఆ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో పాటు పిల్లలతో మాట్లాడి వారిని పాఠశాలకు తిరిగి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచాలంటే, విద్యార్థులు అందుకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళిక బంధంగా సమాయతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాబట్టి విద్యాశాఖకు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. విద్యార్థులు పక్కు గైర్హాజర్ అయితే సిలబస్ అర్థం కాదని, తరగతులు కోల్పోతే పరీక్షలకు



సిద్ధం కాలేరన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు పాఠశాలకు కచ్చితంగా హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ సమయంలో ఆయన వెంట ఇన్చార్జి హెచ్ఎం సి. ఇందుమతి, అలాగే సిఆర్పి దాసులు ఉన్నారు.

## బాలికల అభ్యున్నతికి కార్పొరేట్ కంపెనీలు చేయూత అందించాలి

### జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

**సదాశివపేట నవంబర్ 18(జనం సాక్షి)**

బాలికల సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆర్థిక సాయం అందించడం గర్వించదగ్గ విషయం అని సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రిన్స్ పైప్స్ కంపెనీ, సత్వ కన్సల్టెన్సీ వారి సహకారంతో మహితా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు సదాశివపేట మండల పరిధి నిజాంపూర్, కోనాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో విద్యార్థుల కోసం మహితా సంస్థ ఆధ్వర్యంలో కట్టించిన టాయిలెట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్స్ పైప్స్ కంపెనీ ప్లాంట్ హెడ్ రాజశేఖర్,




మహిత మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సి పైప్స్ రాజశేఖర్ మాట్లాడుతూ మహితా సంస్థ సదాశివపేట మండలంలో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, టెన్త్ క్లాస్ చదువుతున్నటువంటి పేద అమ్మాయిలకు పదివేల రూపాయలు స్కాలర్షిప్ మహిత సంస్థ ద్వారా ఇవ్వడం జరుగుతుందని, తద్వారా వారు ఉన్నత విద్య కొనసాగించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా సదాశివపేట మండలంలోని ఏడు గ్రామాలకు సంబంధించిన విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ బ్యాగ్స్, బుక్స్, పెన్స్, స్కెచ్ పెన్స్ వంటి మెటీరియల్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మహిత సంస్థ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు మరియు విద్యార్థుల కోసం రానున్న కాలంలో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, హెడ్మాస్టర్ రాజశ్రీ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం

### సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**జిన్నారం నవంబర్18 (జనంసాక్షి)**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంగుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన నిరుడు పెంటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అండగా ఉంటామంటూ భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి మల్లేష్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్‌లు కంచర్ల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,



దోమడుగు శంకర్, హనుమంత్ రెడ్డి ,శ్రీనివాస్ ,గౌరీ శంకర్ గౌడ్ ,మొగులయ్య ,తుపాకుల రాజు, సత్యనారాయణ, భాస్కర్, సూర్యనారాయణ, యాదగిరి, యాట దయానంద్, చాకలి ప్రకాష్, తలారి దయానంద్ ,నాగరాజు చంద్రారెడ్డి, లక్ష్మణ్, రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# వెనువెంటనే ధాన్యాన్ని ఖాళీ చేయాలి



**నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి**

**శివ్వంపేట నవంబర్ 18 (జనంసాక్షి):**
రైస్ మిల్లులకు వచ్చే వరి ధాన్యాన్ని వెను వెంటనే వాహనాల నుంచి ఖాళీ చేసి వాహనాలను తిరిగి పంపించాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సూచించారు. శివ్వంపేట మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామ శివారులో ఉన్న కొత్త రైస్ మిల్, శివ్వంపేట గ్రామ శివారులో ఉన్న మరో రైస్ మిల్లులను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం దింపుకున్నారు, ఇంకెంత రావాల్సి ఉంది, మీకు ఎంత కావాలి, మీ రైస్ మిల్లుల సామర్థ్యం ఎంత అనేటటు వంటి వివరాలను రైస్ మిల్ యజమానులను అడిగి తెలుసుకున్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే వాహనాల్లో ధాన్యాన్ని దింపుకోకుండా కాలయాపన చేస్తే, ఆయా మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏరోజుకారోజు వరి ధాన్యాన్ని దించుకోకుంటే కాలయాపన జరిగి కొనుగోళ్ల ప్రక్రియ మందగిస్తుందన్నారు. కాబట్టి మిల్లర్ల యజమానులు ప్రభుత్వానికి, కొనుగోళ్ల ప్రక్రియకు సహకరించాలని ఆర్డీవో పేర్కొన్నారు.

**రోడ్లపై ధాన్యాన్ని ఆరబెడితే చర్యలు తప్పవు**

ఎవరైనా వ్యక్తులు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే అట్టివారిని ఉపేక్షించబోమని నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన శివంపేట నుంచి మండల పరిధిలోని చెన్నాపూర్ కు వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలోని చెన్నాపూర్, చిన్నగొట్టిముక్ల గ్రామాలలో వెంట ఉన్న ఆర్ అండ్ బి రోడ్డుపై ధాన్యాన్ని ఆరబోసిన రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. ఇకపై ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడితే చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇటీవల పరుగులు పలువురు మరణించారని ఆయన రైతులకు వివరించారు. ఈ సమయంలో ఆయన వెంట శివంపేట ఉప తహసిల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్, ఆర్ఐ కిషన్ తదితరులు ఉన్నారు



## స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలి

**ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు**

**కొండాపూర్ నవంబర్ 18 (జనం సాక్షి)**
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజార్టీ స్థానాలు ప్రవేశం చేసుకొవాలని ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు అన్నారు. సోమవారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని కార్యకర్తలను కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్పంచులు గెలిచేలా ప్రతి కార్యకర్త సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18 (జనం సాక్షి )**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటుగా డిఆర్ఓలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## చెరువులో దూకి వ్యాపారస్తుని ఆత్మహత్య

**జోగిపేట నవంబర్18(జనంసాక్షి):**
చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందోల్ మండలం అన్న సాగర్ చెరువు వద్ద చోటుచేసుకుంది, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి, జోగిపేట పట్టణానికి చెందిన కిరాణా మర్చంట్ వ్యాపారస్తుడు ఎస్ నరసింహులు (55) ఆర్థిక ఇబ్బందులు తాళలేక అందోల్ మండల పరిధిలోని అన్నా సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పులు అధికంగా కావడం వ్యాపారం సరిగా నడవ కపోవడంతో అప్పులు ఇచ్చిన వారి వేధింపులు ఎక్కువ కావడంతో మనస్థాపా నికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు మృతుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు, మృతునికి ముగ్గురు కుమార్తెలు భార్య ఉన్నారు, భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 మొగులయ్య తెలిపారు.

## మానవత్వం చాటుకున్న స్నేహితులు

**టేక్మాల్, నవంబర్ 18 (జనంసాక్షి):**
టేక్మాల్ మండల పరిధిలో గొల్లగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి సత్యనారాయణ అప్పుల బాధతో ఉరివేసుకొని చనిపోయినాడు. ఈ విషయం తెలుసుకున్న టేక్మాల్‌లోనీ జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-05 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి కలిసి చదువుకున్న తోటి స్నేహితులు సత్యనారాయణ కుటుంబానికి అండగా నిలవాలని అనుకున్నారు. సత్యనారాయణ దినకర్మ రోజు స్నేహితులు అందరూ కలిసి సుమారు 20 వేల రూపాయలను సోమవారం సత్యం పెద్ద కొడుకు ఈశ్వర్ కు అందజేసినారు. స్నేహితులు మాట్లాడుతూ స్నేహం అంటే కేవలం సంతోషంగా ఉన్నప్పుడుడే కాకుండా బాధలో ఉన్నప్పుడు కష్ట సుఖాలను పంచుకోవాలన్నారు. చిన్నతనం నుండి తమ తో పాటు చదువుకున్న తోటి స్నేహితుడిని కష్టా కాలంలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులు అని బంధువులు, గ్రామస్తులు అభినందించారు.



## ఈనెల 21న మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష

**చేర్యాల నవంబర్ 18 (జనంసాక్షి):**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో హైస్కూలు స్థాయిలో విధ్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంచేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21వ తేదీ గురువారం చేర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో జరిగిన పరీక్షలో 8,9,10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి పరీక్ష సన్నద్ధం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు న్యాల్ కల్‌లో సామాజిక తనిఖీ ప్రజావేదిక..!

**న్యాల్ కల్, నవంబర్ 18, (జనం సాక్షి) :**
జాతీయ ఉపాధి హామీ పథకం15వ విడత మండల స్థాయి సామాజిక తనిఖి ప్రజావేదిక కార్యక్రమాన్ని ఈ నెల19, మంగళవారం ఉదయం10 గం:లకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023 / 24 సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామీ పనుల నిర్వహణపై ఈ నెల 6 నుండి 18 వరకు మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన తుది నివేదికలను మండల స్థాయి ప్రజా దర్బార్ వేదికలో వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. న్యాల్ కల్ లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించే ప్రజా వేదిక మండల సభకు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కార్మికులు, హాజర వ్వాలని ఎంపీడీఓ కోరారు.



## జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీ

**సంగారెడ్డి నవంబర్ 18 (జనం సాక్షి)**
జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి అధ్వర్యంలో గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి వసుంధర సమక్షంలో వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు" పాఠశాల స్థాయి విద్యార్థులకు "యువతపై సామాజిక మాధ్యమం యొక్క ప్రభావం" అనే అంశంపై వ్యాస రచనము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వారి వేంట ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి లైబ్రేరియన్ యస్.వంశీ కృష్ణ, సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, సావిత్రి, మంజుల పాల్గోన్నారు.



## ఉమా సంగమేశ్వరుడికి సకృత రుద్రాభిషేకం

**శివ్వంపేట నవంబర్ 18 (జనంసాక్షి):**
కార్తీకమాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి జంట నగరాలతోపాటుగా ఉమ్మడి జిల్లా పరిధి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సంగమేశ్వరుడిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి పూజ జరిపిన తర్వాత దేవదేవుడికి న్యాసపూర్వక సకృత రుద్రాభిషేకం వేద మంత్రోర్ఛరనాల మధ్యన వైభవంగా జరిపారు. అనంతరం వేద పండితులు పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలతో పుష్పాలతో ఇత్యధికాలతో అభిషేకాలు జరిపి, పంచముఖ రుద్ర స్వరూపాన్ని అద్భుతం తీర్చిదిద్దారు, ఆతదుపరి మంగళహారతి, మంత్ర పుష్పంములను పాటించి, చివరగా అర్చకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## క్షేత్ర సందర్శనలు జ్ఞాన వికాస కారకాలు

**మల్దకల్ నవంబర్ 18 (జనం సాక్షి)**

పాఠ్య పుస్తకాలలో నేర్చుకున్న అంశాలకు సంబంధించిన జ్ఞానాన్ని, వాస్తవంగా జరుగుతున్న అంశాలతో పోల్చుకుని జ్ఞాన వికాసం జరిగే దిశగా క్షేత్ర సందర్శనలు దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. సోమవారం మల్దకల్ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయికి చెందిన 6వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు ఆనంద్, అరుణ రాణిల ఆధ్వర్యంలో మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని, మండల మహిళా సమాఖ్య,మండల వనరుల కేంద్రాలను సందర్శించి, కార్యాలయంలో జరిగే కార్య కలాపాలు, వాటి నిర్వహణా తీరు,సిబ్బంది, సిటిజన్ చార్టర్,బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నిషేధం, బాలల హక్కులు మొదలగు వాటి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్, తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రహ్మాన్, శిశు సంక్షేమ అధికారి లక్ష్మి దేవి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షురాలు వర్షిణి, ఏపీఎం నరహరిలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకనకదాసు జయంతి

**మల్దకల్ నవంబర్ 18 (జనంసాక్షి)**

ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారుడు శ్రీ కనకదాసులవారి జయంతి సందర్భంగా సోమవారం మల్దకల్ మండల కేంద్రంలోని భక్తి మార్గంలో ఉన్న కనకదాసుల విగ్రహానికి స్వయంభు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాసుల స్ఫూర్తిని తీసుకుని ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, గోవర్ధన స్వామి, కేశన్న, శీను, వీరేష్ దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను సత్కరించిన జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ ముదిరాజును, తెలుగు సత్తా ఎడిటర్ గూడెం ఆశన్న ముదిరాజు లను జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి తోట జనార్దన్, తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు, జిల్లా కార్యదర్శి చాపల చిన్నయ్య లు సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లోని ముదిరాజుల ఐక్యతకు తమ వంతు కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు కోరారు.

## మెడికల్ కళాశాల విద్యార్థులకు యాంటి ర్యాగింగ్‌పై అవగాహన

**జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ర్యాగింగ్ అనేది కఠినమైన నేరమని, ర్యాగింగ్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు తప్పవని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు సోమవారం యాంటి ర్యాగింగ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, దాని పర్యవసానాలు, బాధితులకు అందుబాటులో ఉన్న రక్షణ మార్గాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం ఎలా ప్రభావితమవుతుందో వివరించారు. ర్యాగింగ్ కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద




ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆమె అన్నారు. ర్యాగింగ్ అనేది కఠినమైన నేరంగా పరిగణించబడుతుందని, బాధితులు న్యాయ సహాయం పొందేందుకు పోలీసు శాఖ, విద్యాసంస్థలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ర్యాగింగ్ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు గురయినప్పుడు వెంటనే ప్రిన్సిపాల్ లేదా యాంటీ ర్యాగింగ్ కమిటీలకు సమాచారం ఇవ్వాలని, పోలీసు హెల్ప్‌లైన్ లేదా మహిళా హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించాలని, రహస్యంగా తమ సమస్యను వెల్లడించడానికి పోలీసులు అందించిన మాధ్యమాలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. కళాశాల యాజమాన్యం ప్రతి విద్యార్థి భద్రతకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, యాంటి ర్యాగింగ్ కమిటీలు మరింత పటిష్టంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ర్యాగింగ్ నిర్మూలనలో అందరి సహకారం అవసరమని, విద్యార్థులు ఒకరిపై మరొకరు స్నేహ పూర్వకంగా ఉండాలన్నారు. అనంతరం యాంటి ర్యాగింగ్ పోస్టర్లను కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి ఎస్పీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, డి.ఎస్పి వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ రామాదేవి, అధ్యాపకులు, రూరల్ సీఐ గాంధీ, పోలీసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించవద్దు

- **డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి**
- **కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
- **సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ్మా రెడ్డి**

**చిన్నంబావి నవంబర్ 18 (జనం సాక్షి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం, అమ్మాయి పల్లి గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. రైతులు ధాన్యాన్ని దళారుల అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 మద్దతు ధర పొందాలని ధాన్యం విక్రయించిన వారం లోపల రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తో పాటుగా సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి,



సింగిల్ విండో డైరెక్టర్లు, కార్యనిర్వాహన అధికారి నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, ఈదన్న యాదవ్, మందడి కృష్ణ, బాలకృష్ణ, గుండ లక్ష్మయ్య, కిరణ్ కుమార్ గౌడ్, వడ్డేమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## జీడిపల్లి యువతికి గ్రూప్ 4 ఉద్యోగం

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 18 (జనంసాక్షి):**

కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల మాయావతి గ్రూప్ 4లో ఉద్యోగం సాధించింది. జీడిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నాగయ్య, సంతోష దంపతుల కూతురు ఎడ్ల మాయావతి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికై తెలంగాణ గురుకులాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించబడింది. ఎడ్ల మాయావతి చిన్నతనం నుంచే చదువులో చురుగ్గా ఉండేదని గ్రామస్తులు తెలిపారు. గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన మాయావతిని గ్రామస్తులతో పాటు విద్యావేత్తలు పలువురు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

## నేడు మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాలు




**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తైన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో ఈనెల19న మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన సంగీత, నాటక, నృత్య, స్కిట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయేందిర బోయి అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవి కుమార్, జడ్పిసిఈఓ వెంకట రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిపిఆర్ఓ శ్రీనివాస్, డిఆర్డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 10వ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలను విజయవంతం చేయండి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్ నవంబర్ 18 (జనంసాక్షి) : వచ్చే నెల 22న కల్వకుర్తి పట్టణంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ కాస్ కంట్రీ పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు కల్వకుర్తి వేదికగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కౌన్సిలర్ రవి, నాయకులు శ్రీధర్ రెడ్డి,చిన్న రాంరెడ్డి, సతీష్, కాటిక రామస్వామి, పాలెపు కొండలు అథ్లెటిక్స్



అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పోలె అంజయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ ప్రసాద్, సీనియర్ క్రీడాకారులు జహీర్,బాల్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ నాయకులు కావలి గోవింద్**

**పెబ్బేరు నవంబర్ 18 (జనంసాక్షి)**

రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి గోవింద్ అన్నారు. సోమవారం పెబ్బేరు మండల పరిధి శాగపూర్ గ్రామంలో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో వైస్ చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా కావలి గోవింద్ మాట్లాడుతూ..రైతులకు అందుబాటులో



ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు, అదేవిధంగా మా ప్రభుత్వం సన్న రకం పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తుందని కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనిఆయన అన్నారు. ఈ కార్యక్రమం మాజీ వైస్ ఎంపీపీ బాలచంద్ర రెడ్డి, కృష్ణయ్య, సందీప్ రెడ్డి, మరాఠి మన్యం, పగడాల కృష్ణ, సంధ ఈశ్వర్, జక్కుల శీను, గొల్ల రామకృష్ణ, కడుకుంట్ల శ్రావణ్ కుమార్, బలరాం, గువ్వలగోపి, మహాదేవు నాయుడు, కుమ్మరి నరసింహ, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు, హమాలి సంఘం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**లింగాల , నవంబర్ 18 (జనం సాక్షి)**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. సోమవారం మండలంలోని మానాజీపేట, రాంపూర్, వల్లభాపూర్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాస్ మోక్ పరీక్షల గురించి 3,4 తరగతుల విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు బోధించాలని అందించాలని ప్రధానోపాధ్యాయులకు వంట ఏజెన్సీ వారికి సూచించారు. అదేవిధంగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలకు




సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కుల గణన సర్వే సకాలంలో పూర్తి చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్పిలు పాల్గొన్నారు.



## బోనస్ తప్పకుండ ప్రభుత్వం అందిస్తుంది

**నర్వ (జనంసాక్షి):**

నర్వ మండల కేంద్రంలో పిఏసిఎస్ నందు నిన్న మఖ్తల్ ఏమ్మెల్యే డాక్టర్.వాకిటి శ్రీహరి ఆదేశానుసరం కాంగ్రెస్ నేతలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ బీసం చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ బీఆర్ఎస్,బీజేపీ కుట్రపూరిత మాటలు నమ్మవద్దని మీరు పండించిన సన్నరకం వడ్లకు నిర్ణిత రేటు ప్రభుత్వం డేటా ఎంటర్ ఇన 48 గంటలలోపే రైతుల అకౌంట్లో రూపాయలు జామచేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పది పదిహేను రోజులలో కింటలకు 500,/- రూపాయలు బోనస్ తప్పకుండా రైతుల అకౌంట్‌లోకి ప్రభుత్వం తప్పకుండ జామచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ లక్ష్మణ్ జిల్లా నాయకులు, కృష్ణ రెడ్డి నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహెబూబ్ సుభానీ దర్గాను నిర్మించింది నిరంజన్ రెడ్డి

## కాదంటున్న కాంగ్రెస్ నేతలు దర్గాపై ప్రమాణం చేయాలి

### బీఆర్ఎస్ జిల్లా నేత జహంగీర్ డిమాండ్

**వనపర్తి నవంబర్ 18 (జనంసాక్షి)**

వనపర్తి పట్టణంలోని నల్లచెరుపు సమీపంలో మహెబూబ్ సుభానీ దర్గాను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన సొంత డబ్బుతో నిర్మించారని జిల్లా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా నేత షేక్ జహంగీర్ వెల్లడించారు. సోమవారం స్థానిక పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ దర్గాను ఎమ్మెల్యే మేఘారెడ్డి నిర్మించారని కొంత మంది కాంగ్రెస్ నాయకులు చెప్పడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. ఒక వేళ మీరే నిర్మించి ఉంటే ఎమ్మెల్యే గాని మీరు గాని దర్గాపై ప్రమాణం చేసి చెప్పాలని కాంగ్రెటస్ నాయకులకు సవాల్ విసిరారు. వనపర్తి పట్టణంలో జరిగిన రోడ్లకు విస్తీర్ణంలో భాగంగా పాత బజారులో గల పురాతన మహెబూబ్ సుభానీ పోతుండడం వలన ముస్లీం సోదరుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండాలని అప్పటి వ్యవసాయ శాఖ్హా మంత్రి నిరంజన్ రెడ్డి నల్లచెరువు వద్ద స్థలాన్ని కేటాయించి సొంత డబ్బుతో నిర్మించిన సంగతి ప్రజలందరికీ తెలుసని కాని కాంగ్రెస్ నాయకులు కళ్ళుండి కూడా కబోధుల్లో మాట్లాడడం అవివేకం అన్నారు. ముస్లీం మైనార్టీల కోసం రూ.2.80 కోట్లతో అధునాతన సౌకర్యాలతో షాదీఖానా నిర్మించారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు స్టార్ రహీమ్, సయ్యద్ జమీల్ ,వహీద్, ముదసర్, ఖాదర్, అలీమ్, ఖాధర్షా, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి

అనంతరం మార్చాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజతో పాటు శంకుస్థాపనలు చేసి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ షేక్ ఏజాస్, పిఏసిఎస్ సిఈఓ వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శేఖర్,నాయకులు నాని, సతీష్, చంద్రకాంత్ రెడ్డి, రవిగౌడ్, మసూద్, కరణ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు

**మానవపాడు, నవంబర్ 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గం.. ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామంలో సోమవారం వడ్లకొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు, మరియు ఐకెపి కన్వీర్ తలారి కుమార్, ఏఈఓ ప్రవళిక. ఈ కార్యక్రమంలో ఐకేపీ కన్విర్ తలారి కుమార్, ఏ ఈ ఓ ప్రవళిక మహిళ సంఘం లీడర్లు పద్మమ్మ, లక్ష్మి, మార్తమ్మ, మరియు వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్, సోమనాద్రి పోతురాజు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మందర్ రెడ్డి, వెంకటేష్, కాశపోగు బీచుపల్లి, హనుమంతు, కొండెరు గ్రామ కమిటీ ప్రెసిడెంట్ తిమ్మప్ప గౌడ్, సిరాజ్ మిరాజ్, మంద యోహాను, మెస్త్రి బీచుపల్లి, పబుల్ రాజు, గుట్కా పాండు నారాయణ, టీ. బాబు, బోయ మహేష్, బొంబాయి మహేష్, కడుపులగడ్డ నర్సింహా, బీ.మద్దిలేటి, నత్తి మాదిలేటి, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

### చారకొండ తహసిల్దార్ సునీత

**చారకొండ, నవంబర్ 18 (జనంసాక్షి)**

మండల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సద్విని చేసుకోవాలని తాసిల్దార్ సునీత అన్నారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం



గా తాసిల్దార్ సునీత మాట్లాడుతూ మండలంలోని ప్రజలు రైతులు సమస్యలు ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, వీఎల్ఓ షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.



## హజరత్ అమీనుద్దీన్ ఓలియా 120వ ఉర్స్ ఉత్సవాలు

**ఊర్కొండ నవంబర్ 18 (జనం సాక్షి)**

మండల పరిధిలోని ఊర్కొండ పేట గ్రామంలో ఉన్నటువంటి హజరత్ అమినోద్దీన్ ఓలియ 120 వ ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19 మంగళవారం గందోస్తవం బుధవారం రోజు దీపారాధన ,గురువారం రోజు అన్నదానం ఉంటుందని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోనీ భక్తులు, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.